క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విష్ణు, గాయత్రి

పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేట జెడ్పీ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులు విష్ణు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్–17 బాలుర జట్టుకు, గాయత్రి అండర్–17 బాలికల జట్టుకు ఎంపికయ్యారని హెచ్‌ఎం వేదవతి బుధవారం తెలిపారు. ఇటీవల పుత్తూరులోని జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన సెలెక్షన్స్‌లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు వీరిద్దరూ ఎంపికయ్యారని చెప్పారు. ఈ నెల 5, 6, 7 తేదీలలో ఒంగోలులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులను పీడీ దొరై, ఉపాధ్యాయులు అభినందించారు.

కరువు మండలంగా రొంపిచెర్ల


మండలంలో వర్షాభావంతో ఎండుతున్న వేరుశనగ పంట

రొంపిచెర్ల: కరువు మండలంగా రొంపిచెర్లను ప్రకటించారని మండల వ్యవసాయాధికారి సుధారాణి సోమవారం తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో మండలంలో 175 హెక్టార్లలో 420 మంది రైతులు వేరుశనగ పంటను సాగు చేశారని, అయితే వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. దీంతో ప్రభుత్వం రొంపిచెర్లను కరువు మండలంగా ఎంపిక చేసిందన్నారు. దెబ్బతిన్న పంట గురించి ప్రభుత్వానికి నివేదికను పంపినట్లు తెలిపారు. ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిన వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామన్నారు.

సబ్సిడీపై పీవీసీ పైపులు


పైపులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

పులిచెర్ల(కల్లూరు): ప్రధాన మంత్రి కృషి సంయోజన కింద వాటర్ షెడ్ పథకంలో సబ్సిడీపై రైతులకు పీవీసీ పైపులను మతుకువారి పల్లె సచివాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఒకొక్క రైతుకు 35 పైపుల చొప్పున 14మంది రైతులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గోవిందరెడ్డి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, వాటర్‌షెడ్ జేఈ తేజస్వి, రైతులు సురేంద్రరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

భరత్‌కు ఒక్క అవకాశం ఇవ్వరూ!


మహిళలతో మాట్లాడుతున్న పద్మజ

కుప్పం రూరల్: తన బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అమ్మ పద్మజ కోరారు. బుధవారం మండలంలోని ఉర్లవోబనపల్లె పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ఆమె ప్రజలతో మాట్లాడారు. ఈ పర్యాయం ఎన్నికల్లో భరత్‌ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపుతాడన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన బిడ్డపై నమ్మకం ఉంచి, ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని, రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి తోడ్పడాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు అబ్బు, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న పార్టీ నేతలు

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లె పంచాయతీ గిడ్డపల్లెకు చెందిన సల్లాపురెమ్మ(80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఇది తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక వైఎస్సార్ సీపీ నేతల ద్వారా మృతుని కుటుంబానికి రూ.10 వేలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కేశవరెడ్డి, రామలింగారెడ్డి, లక్ష్మణరెడ్డి, శీనప్ప పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం విక్రేత అరెస్ట్



చౌడేపల్లె: కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రవికుమార్ బుధవారం తెలిపారు. పరికిదొనకు చెందిన కె.శ్రీనివాసులు అక్రమంగా మద్యం టెట్రా ప్యాకెట్లను విక్రయిస్తున్నారని పక్కా సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. దాడుల్లో శ్రీనివాసులు నుంచి 120 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి పుంగనూరు కోర్టుకు తరలించగా న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించారని ఎస్‌ఐ చెప్పారు.

పలమనేరు : పొట్టి శ్రీరాములు చిత్రపటం ముందు నివాళులర్పిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు, పుంగనూరు : అమరజీవి చిత్రపటం ముందు నివాళులర్పిస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, నాగరాజారెడ్డి, కుప్పంలో..





'అమరజీవి'కి ఘన నివాళి

పుంగనూరు: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘననివాళులర్పించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి తదితరులు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌లో హెచ్‌ఎం రుద్రాణి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రాష్ట్రం కోసం ఆయన 52 రోజులు నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని స్మరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణ, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు జయరామిరెడ్డి, ప్రభాకర్‌నాయక్, తేజ పాల్గొన్నారు.

సోమల: స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం,పోలీస్ స్టేషన్, అన్ని గ్రామ సచివాలయాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రభాకర, ఎంపీడీఓ నాగరాజ, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఏపీఓ దినకర్ బాబు, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, ఎస్‌ఐ వెంకట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ శ్రీనాథ్, సూర్యనారాయణ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కరీముల్లా, సైపుల్లాఖాన్, ఓబులేసు, అమరనాధరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పలమనేరు: స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, సిబ్బందితో కలసి ఆంధ్ర రాష్ట్రావతరణ దినోత్సవం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పొట్టిశ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి ఎన్నటికీ మరువరాదన్నారు. అలాగే స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గొబ్బిళ్లకోటూరు అంగన్‌వాడీ సెంటర్‌లోనూ ఇదే కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు గురురాజారావు, సమాజసేవకులు మోహన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీపతి, న్యాయవాదులు, పెన్షనర్ల సంఘ నాయకులు, మున్సిపల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వి.కోట: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యువరాజు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగాన్ని కీర్తించారు. ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

కుప్పం రూరల్: ఆంధ్ర రాష్ట్ర ఆవతరణను పురస్కరించుకుని పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పూలమాలలు వేసి, నివాళులు అర్పించి మాట్లాడారు. నాయకులు రంగయ్య, సోమశేఖర్, మణి, సయ్యద్ ఆలీ, జగన్, మునిరాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


పుంగనూరు: హైస్కూల్లో..,


పలమనేరు : గొబ్బిళ్లకోటూరు అంగన్‌వాడీ కేంద్రంలో..,


సోమల: మండల పరిషత్ కార్యాలయంలో..,


రొంపిచెర్ల : మండల పరిషత్ కార్యాలయంలో..

మంత్రి పెద్దిరెడ్డి నివాళి


నివాళులు అర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లె ఎంపీటీసీ సభ్యురాలు శ్రీలత తల్లి శ్యామలమ్మ గుండెపోటుకు గురై మరణించారు. పాలమంద పంచాయతీ దాశిరెడ్డిగారిపల్లెలో ఆమె మృతదేహాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, వ్యవసాయ సలహామండలి జిల్లా సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బీమా సాయం అందజేత


మృతుడి భార్యకు బీమా సొమ్ము అందజేస్తున్న సచివాయ కన్వీనర్ కార్తిక్

బైరెడ్డిపల్లె: మండలంలోని దేవదొడ్డికి చెందిన ఎస్.ఇస్మాయిల్ బుధవారం హఠాన్మరణం చెందాడు. దీంతో మృతుడి భార్య హసీనాకు జగనన్న బీమా పథకం కింద తక్షణ సాయంగా రూ.10వేలను మండల సచివాలయ కన్వీనర్ కార్తిక్ అందజేశారు. త్వరలో మరో రూ.90వేలు ఆమె ఖాతాలో జమ చేయనున్నట్టు ఆయన చెప్పారు.

పింఛన్ల పంపిణీ

పుంగనూరు: వేకువజాము నుంచి బుధవారం పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలో మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషా , జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో వలంటీర్లు, అలాగే మండలంలోని మంగళంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ నారాయణ ఆధ్వర్యంలో పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండలంలో బుధవారం ఉదయం నుంచే గ్రామాల్లో సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. 18 పంచాయతీల్లో వీటిని పంపిణీ చేస్తున్నట్టు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు.


తిరుపతిలో పింఛను ఇస్తున్న వలంటీర్ కవిత

తిరుపతికి వెళ్లి..

పలమనేరు: పట్టణంలోని పాతపేటకు చెందిన అజీజ్ ఇటీవల గాయపడి తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఆ వార్డు వలంటీర్ కవిత అక్కడికెళ్లి అతడికి పింఛను అందజేసింది.వార్డు కౌన్సిలర్ హైదర్ వలంటీర్‌ను అభినందించారు.


పుంగనూరు : ఉబేదుల్లా కాంపౌండులో పెన్షన్ పంపిణీ చేస్తున్న జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము

కుప్పం మండలంలో..

కుప్పం రూరల్: కుప్పం మండలంలోని బుధవారం 91 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ వీఎస్‌ఎస్. ఖాదర్‌బాషా తెలిపారు. 9 శాతం మంది లబ్ధిదారులు గ్రామాల్లో లేకపోవడం వల్ల పంపిణీ చేయలేకపోయామని, 2, 3వ తేదీల్లో పూర్తి చేస్తామని చెప్పారు.


సదుం: పింఛన్లు ఇస్తున్న సర్పంచ్ ఉషారాణి

'ఉపాధి' సిబ్బందితో సమీక్ష


మాట్లాడుతున్న డ్వామా ఏపీడీ నీలిమ

చౌడేపల్లె: గ్రామస్థాయిలో ఏడు రకాల రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని డ్వామా ఏపీడీ నీలిమ ఆదేశించారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో ఆమె సమీక్షించారు. ప్రతి గ్రామంలోనూ ఉపాధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేయాలని, కూలీలకు వంద రోజులు పనులు కల్పించాలన్నారు. రైతులతో మొక్కలు నాటించాలన్నారు. మండల స్థాయిలో ప్రతినెలా 25వ తేదీ లోపు అన్ని రికార్డులను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. జియో ట్యాగింగ్, రీచార్జ్ స్ట్రక్చర్ పనులు, జీజీఐ ప్యారా మీటర్స్ అంశాలపై సమీక్షించారు. సమావేశంలో ఏపీఓ శ్రీనివాస్ యాదవ్, జేఈ ధనుంజయుడు, టీఏలు అమరనాథ్, సయ్యద్‌బాషా, సీఓలు భరత్, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

పుంగనూరు: మండలంలోని చంద్రమాకులపల్లె హైస్కూల్ విద్యార్థులు నియోజకవర్గ స్థాయి త్రోబాల్ పోటీల్లో విన్నర్స్‌గా నిలిచినట్లు ఆ స్కూలు ఫిజికల్ డైరెక్టర్ మురళీధర్ తెలిపారు. సోమల మండలం కందూరులో జరిగిన జోనల్ పోటీల్లో తమ స్కూలు విద్యార్థులు సత్తా చాటారని, వారిని హెచ్‌ఎం శ్రీదేవి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ భరత్ రెడ్డి, టీచర్లు అభినందించారని ఆయన చెప్పారు.


క్రీడాకారులతో పీడీ మురళీధర్

బాల్ బాడ్మింటన్ విన్నర్స్ నేలపల్లె


బహుమతులు అందుకున్న క్రీడాకారులతో రోసా అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు

రొంపిచెర్ల: పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పుంగనూరు నియోజక వర్గ బాల్ బాడ్మింటన్ పోటీల బాలికల విభాగంలో విన్నర్స్‌గా పెద్దపంజాణి మండలం నేలపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారని ఎంఈఓ ఇందిర తెలిపారు. ఈ పోటీలలో 8 బాలుర 8 బాలికల జట్లు పాల్గొన్నాయి. బాలికల విభాగంగా రన్నర్స్‌గా మండలంలోని పెద్దమల్లెల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు. అలాగే బాలుర విభాగంలో విన్నర్స్‌గా సోమల ఉన్నత పాఠశాల, రన్నర్స్‌గా పెద్ద పంజాణి మండలం నేలపల్లె ఉన్నత పాఠశాల నిలిచాయి. ఈ జట్లకు బుధవారం బహుమతులు ప్రదానం చేసి ఎంఈఓ, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. విద్యార్థులు క్రీడలతో కూడా భవితకు బాటలు వేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రీడాకారులకు రొంపిచెర్ల పూర్వ విద్యార్థుల యూనియన్ భోజన వసతి కల్పించింది. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, రోసా సంస్థ ప్రతినిధులు వెంకటరమణారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రేమానందం, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం




సదుం: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వెంకటనాథరెడ్డి, సోమల: విద్యార్థులకు అవగాహనకల్పిస్తున్న ఎస్‌ఐ

సదుం: సైబర్ నేరాల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాకు బానిసలు కారాదని, లోన్, గేమింగ్ యాప్‌లు, వాట్సప్, ఇన్‌స్ట్రాగామ్ తదితర వాటితో మోసపోయే అవకాశం ఉందన్నారు. అనవసర మెస్సేజ్ లింకులను తెరవరాదన్నారు. ప్రిన్సిపల్ వెంకటనాథరెడ్డి మాట్లాడుతూ, చదువుపై తప్పితే ఇతరత్రా వ్యాపకాలపై విద్యార్థులు దృష్టి సారించి కెరీర్‌ను నాశనం చేసుకోరాదని హితవు పలికారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మారుతి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలాస్వామి, లెక్చరర్లు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: సైబర్ నేరాలపై బుధవారం స్థానిక ఎస్‌కేవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎస్‌ఐ వెంకట నరసింహులు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు కోరితే తెలియజేయరాదన్నారు. అలాగే బ్యాంకు ఖాతా వివరాల కోసం సంబంధిత అధికారులు ఎవరూ ఫోన్ చేయరన్నారు. లోన్, గేమ్స్ యాప్స్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి జయరాం, అధ్యాపకులు బట్టు శివయ్య, రవీంద్రారెడ్డి, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు

చౌడేపల్లె: మైనర్లు బైక్‌లతో పాటు ఇతర వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడంతోపాటు వారి తల్లితండ్రులపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని ఎస్‌ఐ రవికుమార్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మితిమీరిన వేగంతో బైక్స్ నడుపుతూ మృత్యువాత పడుతున్న వారిలో అధికులు యువకులు, విద్యార్థులేనని ఒక అధ్యయనంలో తేలిందన్నారు. యువత ఇలా పిన్నవయస్సులోనే దుర్మరణం చెందడం కుటుంబాలకే కాకుండా దేశానికి కూడా నష్టదాయకమని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మైనర్ పిల్లలకు బైక్‌లు ఇచ్చే ముందు వారి తల్లిదండ్రులు ఆలోచించాలని చెప్పారు. అలాగే సైబర్ నేరాలకు గురై నగదు మోసాలకు గురవుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులకు, ఫోన్‌లో వివరాలు అడిగిన వారికి, వ్యక్తిగత వివరాలతోపాటు ఓటీపీ వివరాలు తెలియజేయరాదన్నారు.


చౌడేపల్లె : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రవికుమార్


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రామకుప్పంలో..

రామకుప్పం: విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రామకుప్పం పోలీసులు అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్‌హెచ్‌ఓ మురళీబాబు విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ రామమూర్తి

చౌడేపల్లె: విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ రామమూర్తి అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో పుంగనూరు జోనల్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ పోటీలను నిర్వహించనున్నట్టు కబడ్డీ సంఘ కార్యదర్శి రామచంద్ర తెలిపారు. తొలిరోజు సీనియర్ జూనియర్ బాలుర, బాలికల విభాగాల్లో ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, పిల్లారి జీవన్ తదితరులు క్రీడల నిర్వహణకు ఆర్థిక సహకారం అందజేశారు. వారిని ఉపాధ్యాయులు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

విజేతలు వీరే

సీనియర్ బాలికల విభాగంలో విన్నర్స్‌గా చౌడేపల్లె ఉన్నత పాఠశాల, రన్నర్స్‌గా పుదిపట్ల ఉన్నత పాఠశాల, జూనియర్ బాలుర విభాగం పోటీల్లో విన్నర్స్‌గా ఎంజేపీ సదుం జట్టు, రన్నర్స్‌గా సదుం జెడ్పీ హైస్కూలు జట్లు నిలిచాయి. గెలుపొందిన జట్లకు ఉపాధ్యాయుల బృందం, రామచంద్ర, వెంకటేష్, రాజేంద్ర, రెడ్డెమ్మ తదితరులు బహుమతులు అందజేశారు. పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల, పెద్దపంజాణి మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులకు ప్రదానం

టెక్నాలజీతో విద్యార్థులకు మెరుగైన విద్య

గుడుపల్లె: విద్యార్థులకు నూతన టెక్నాలజీలతో మెరుగైన విద్యను అందించాలని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ సభ్యులు జాకీర్ హుస్సేన్ సూచించారు. బుధవారం స్థానిక మోడల్ స్కూల్‌ను ఆయనసందర్శించారు. రికార్డులతోపాటు స్కూల్ ల్యాబ్‌ను పరిశీలించారు. స్టీమ్ ల్యాబ్ ఉపయోగాలు, విజ్ఞాన శాస్త్ర, సాంఘిక శాస్త్ర క్లబ్బుల గురించి వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ భువనేశ్వరి, టీచర్లతో చర్చించారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' ఒక వరం

వి.కోట: ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందాలన్న లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం చుట్టారని, ఇది ప్రజలకు ఒక వరం లాంటిదని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం కర్నిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మెరుగైన వైద్యసేవలందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. నాయకులు వెంకటేష్, మోహన్‌రాజు, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసులు, కామేష్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


మందుల కిట్‌ను ఇస్తున్న జెడ్పీ చైర్మన్, ప్రజాప్రతినిధులు

నాడు-నేడు పనులను వేగవంతం చేయండి


నాడు-నేడు పనులపై సమీక్షిస్తున్న వెంకటరమణారెడ్డి

పలమనేరు: మండలంలో నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి పలు పాఠశాలల హెచ్‌ఎంలను ఆదేశించారు. మండలంలో పనులు జరుతుతున్న హెచ్‌ఎంలతో బుధవారం ఆయన స్థానిక ఎమ్మార్సీలో సమావేశమయ్యారు. చేస్తున్న పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎంఈఓ లీలారాణి, సీఆర్పీలు పాల్గొన్నారు.

'టపాకాయల విక్రయానికి అనుమతి తప్పనిసరి'

పుంగనూరు: పట్టణంలో అనుమతి లేకుండా టపాకాయలు విక్రయిస్తే కేసులు, జరిమానా తప్పదని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు హెచ్చరించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో టపాకాయల విక్రేతలకు సమావేశం నిర్వహించారు. లైసెన్సులు కలిగిన వారు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. దుకాణాల వద్ద అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.